మృతుల కుటుంబాలకు పరామర్శ

మిరుదొడ్డి: మోతెలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సోలిపేట సతీశ్‌రెడ్డి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఫిబ్రవరి 12 : అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని మోతె గ్రామంలో ఇటీవట ఒకే రోజు వివిధ కారణాల చేత ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సోలిపేట సతీశ్ రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, రాజేశ్వర్, బాపురెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

గిరిపల్లిలో ...

గజ్వేల్, ఫిబ్రవరి 12: అప్పులు కట్టలేక తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబాన్ని మండలంలోని గిరిపల్లిలో ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ బుధవారం పరామర్శించారు.

మృతుడి భార్యను ఓదార్చుతున్న మాదాసు శ్రీనివాస్

గ్రామానికి చెందిన బండారి రవీందర్ మూడు రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాల రమేశ్‌గౌడ్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి,బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేశ్, యాదగిరి, భిక్షపతి, నరేశ్ పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలి

చేర్యాల, ఫిబ్రవరి 12 : భూ సమస్యలు పరిష్కరించి రైతుబంధు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరు తూ మండలంలోని శబాష్‌గూడెం రైతులు బుధవారం తహసీల్దార్ సమీర్ అహ్మద్‌ఖాన్‌తో పాటు ఏవో బోగేశ్వర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగపురి రెవెన్యూ శివారులోని 724 సర్వే నెంబర్‌తో పాటు ఇదే భూమికి ఆనుకుని ఉన్న సర్వేనంబర్లను టిపన్ సహాయంతో సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. సదరు భూముల్లో అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్లలో ఉన్న ప్లాట్లను తొలగించాలన్నారు. 40 ఏండ్ల నుంచి రికార్డుతోపాటు కబ్జాలో ఉన్నామని, కొందరు రియల్ వ్యాపారులు సొంత ప్రయోజనాల కోసం పొజిషన్ రికార్డు తొలగించుకుంటూ అక్రమంగా రికార్డు చేసుకుని భూమిని ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తున్నారని వారి

తహసీల్దార్‌నకు వినతిపత్రం అందజేస్తున్న శబాష్‌గూడెం రైతులు

పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం ఏవోను కలిసి 724,660 సర్వే రంబర్లలో ఉన్న రైతులకు రైతుభరోసా డబ్బులు రాలేదని, తమకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ సర్వే నంబర్లలో రెవెన్యూ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించి రైతుభరోసా ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.అధికారులను కలిసిన వారిలో బి.కిరణ్,ఎం.తిరుపతి, యాదగిరి, భిక్షపతి, రాములు, సత్తయ్య, వెంకట్, భాస్కర్, కరుణాకర్,రాజు, స్వామి, యాదగిరి ఉన్నారు.

భాషా పండితులకు ఉద్యోగోన్నతులు కల్పించాలి

కడవేర్గు పాఠశాలలో కాంతికృష్ణను సన్మానిస్తున్న భాషా పండితులు

చేర్యాల, ఫిబ్రవరి 12 : రాష్ట్రంలోని 8632 మంది భాషా పండితులకు ఉద్యోగోన్నతులు లభించాయని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్లపల్లి తిరుమల కాంతికృష్ణ తెలిపారు.మండలంలోని కడవేర్గు ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన తెలుగు పాఠశాల సముదాయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వేలాది మందికి ఉద్యోగోన్నతులు లభించినప్పటికీ మరింత మంది పండితులకు రాలేదని, మిగిలిన వారికి ఉద్యోగోన్నతులు కల్పించేందుకు తమ సంఘం విశ్రమించిందన్నారు. ప్రభుత్వం వారికి ఉద్యోగోన్నతి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం ఇటీవల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కాంతికృష్ణను ఉపాధ్యాయులు సన్మానించారు. జిల్లా సహాయ కార్యదర్శి కనకలింగం, చేర్యాల కన్వీనర్ నవీన్, రామచంద్రమూర్తి, శ్రీనివాస్, రాజిరెడ్డి, కవిత, శారద, రఘుపతి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

కొండపోచమ్మ హుండీ ఆదాయం రూ.12,80,943

జగదేవపూర్ ఫిబ్రవరి12: భక్తులు కానుకల రూపంలో కొండపోచమ్మ దేవాలయానికి సమర్పించిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వినియోగించనున్నట్లు ఈవో రవికుమార్ తెలిపారు. మండలంలోని తీగుల్‌నర్సాపూర్‌లోని కొండపోచమ్మ దేవాలయం హుం డీని బుధవారం దేవాదాయ శాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి,ఈవో రవికుమార్, పోలీసు సిబ్బంది, ఆలయ ధర్మకర్తల సమక్షంలో లెక్కించారు. ఈసందర్భంగా ఈవో మాట్లాడుతూ 75 రోజుల అమ్మవారిజాతరలో భక్తులు సమర్పించిన ఆదా యం రూ.12, 80,943 వచ్చినట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ రజిరమేశ్, మాజీ చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, డైరెక్టర్ నరేశ్, సిబ్బంది మహేందర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, కనకయ్య, యాదగిరి, అంజయ్య, హరి, చిన్న, చందు, రాజ రాజేశ్వరి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీలవాణి వినిపిద్దాం



మాట్లాడుతున్న బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు

సిద్దిపేట టౌన్,ఫిబ్రవరి 12 : బీసీ బహుజన అభ్యర్థి కొమురయ్యను ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపిస్తే బీసీవాణిని చట్టసభలో వినిపిస్తారని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు అన్నారు.సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సగేశ్ యాదవ్,ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్,బీసీ టీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్,కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

వాహనదారులకు జరిమానా

సిద్దిపేట టౌన్,ఫిబ్రవరి 12 : మద్యం తాగి వాహనాలు నడిపిన మందు బాబులకు సిద్దిపేట కోర్టు జరిమానా,జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెలువరించింది. సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం. ట్రాఫిక్ సర్కిల్ పరిధిలో సిబ్బందితో కలి సి బుధవారం నర్సాపూర్,ఎంపీడీవో చౌరస్తాతో పాటు రాజీవ్‌రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఆరుగురు పట్టుబడినట్లు తెలిపారు. మందుబాబులను న్యాయమూర్తి కాంతారావు ఎదుట హాజరుపర్చగా వాహనదారులకు రూ.8 వేల జరిమానా అందులో ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.



కొండపాక(కుకునూరుపల్లి), ఫిబ్రవరి 12 : కుకునూరుపల్లిలో భగవాన్ సత్యసాయి శత జయంతి నిర్వహించారు. 100 మందిచే సామూహిక సత్యసాయి వ్రతాలు ఆచరించి అన్నప్రసాదం వితరణ చేశారు.

బీఆర్ఎస్ గెలుపునకు కృషిచేయాలి

మద్దూరు: గాగిళ్లాపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ధూళిమిట్ట: బైరాన్‌పల్లిలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

క్లస్టర్ ఇన్‌చార్జిలు శ్రీధర్, బాల్‌నర్సయ్య, నాగేశ్వర్‌రావు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి12: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని ఆపార్టీ క్లస్టర్ ఇన్‌చార్జిలు అంకుగారి శ్రీధర్, ముస్త్యాల బాల్‌నర్సయ్య, ముస్త్యాల నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్, వంగపల్లి, ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి, కూటిగల్, రెడ్యానాయక్‌తండాల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాలమేరకు బీఆర్‌ఎస్ మద్దూరు, ధూళిమిట్ట మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరిఅధ్యక్షతన బీఆర్‌ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జిలు శివగారి అంజయ్య, పచ్చిమడ్ల సతీశ్, సిద్ధిరాములు, మానస, మాజీ సర్పంచ్‌లు బర్మ రాజమల్లయ్య, బొల్లు కృష్ణవేణీచంద్రమౌళి, మాజీ ఎంపీటీసీ నందనబోయిన నర్సింహులు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షులు దాసరి పురుషోత్తం, చెవిటి మహేశ్, నాయకులు నాచగోని వెంకట్‌గౌడ్, ఇమ్మడి సంజీవరెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థులను ఆదరించాలి

చేర్యాల, ఫిబ్రవరి 12 : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే సీపీఎం అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదరించాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కోరారు.పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరాడే గొంతుకలను స్థానిక ఎన్నికల్లో గెలిపించడం ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.సమావేశంలో నాయకులు రాళ్లబండి శశిధర్, కొంగరి వెంకటమావో, బండకింది అరుణ్‌కుమార్, బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, తాడూరి రవీందర్, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, రాళ్లబండి నాగరాజు, ఎండీ షఫీ, పోతిరెడ్డి రాజు పాల్గొన్నారు.

చేర్యాలలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

గోదావరి జలాలను తరలిస్తే ప్రత్యక్ష పోరాటాలు

చేర్యాల, ఫిబ్రవరి 12 : చేర్యాల ప్రాంత రైతుల అభివృద్ధి కోసం కొమురవెల్లి మండలంలో నిర్మించిన తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తే ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తామని జేఏసీ చైర్మన్ డా.ఆర్.పరమేశ్వర్ అన్నారు.పట్టణంలోని జాక్ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తపాస్‌పల్లి రిజర్వాయర్ నింపి ఈ ప్రాంతంలోని చెరువులు, కుంటలు నింపాలని, ఈ ప్రాంత పొలాలను ఎండబెట్టి ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తే జేఏసీ చూస్తూ ఊరుకోదన్నారు.భూగర్భ జలాలు అడుగంటిపోయి పొలాలు ఎండిపోతున్నాయని, వెంటనే సంబంధితశాఖ అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. సమావేశంలో జేఏసీ ప్రతినిధులు పుర్మ ఆగంరెడ్డి, అందె బీరయ్య, అందె అశోక్, మల్లిగారి యాదయ్య, బుట్టి సత్యనారాయణ, తడ్క లింగమూర్తి, పాల లక్ష్మీనారాయణ,అవుశర్ల యాదయ్య పాల్గొన్నారు.

చేర్యాలలో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ పరమేశ్వర్

కాటేజీలకు మట్టి శాంపిళ్ల సేకరణ

చేర్యాల, ఫిబ్రవరి 12 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి క్షేత్రంలో డోనర్ స్కీంలో భాగంగా 100 గదులు నిర్మించేందుకు ఆలయవర్గాలు కార్యాచరణ రూపొందించాయి. ఈ క్రమంలో డోనర్లు గదులు నిర్మించేందుకు ముందుకు వస్తుండడంతో 100 గదులు నిర్మించే ప్రదేశాన్ని ఆలయ అధికారులు నిర్ధారించారు.100 గదులు నిర్మించే ప్రదేశంలో మొదటగా మట్టి పరీక్షలు చేయాలని నిర్ణయించడంతో సంబంధితశాఖ అధికారులు హైదరాబాద్ నుంచి కొమురవెల్లికి వచ్చి మట్టి శాంపిళ్లను బుధవారం సేకరించారు. అధికారులు మట్టి పరీక్షలు జరిపి నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఇక 100 గదుల కాటేజీల నిర్మాణ పనులు కొనసాగనున్నాయి.రోజురోజుకు స్వామివారి క్షేత్రానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. దీంతో గదుల కొరత తీవ్రమవుతుండటంతో 100 గదులను దాతల సహాయంతో నిర్మించాలని అధికారులు నిర్ణయించి పనులు పూర్తిచేసే విధంగా ముందుకు సాగుతున్నారు.ఆలయ ఈవో కె.రామాంజనేయులు మట్టిశాంపిళ్ల సేకరణతో పాటు వాటిని పరీక్షలు చేయించే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.సాయిల్ టెస్ట్‌కు వచ్చిన అధికారులతో పాటు ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సూపరింటెండెంట్ శ్రీరాములు, సిబ్బంది ఉన్నారు.

కొమురవెల్లిలో మట్టి శాంపిళ్లు సేకరిస్తున్న అధికారులు

రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి12: ధూళిమిట్ట మండలంలోని బెక్కల్ రామచల క్షేత్రంలో కొలువుదీరిన భ్రమరాంబిక సహిత రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 5గంటలకు మేలుకొలుపు, 6గంటలకు దిష్టి కుంభంతో పాటు ఉదయం 10గంటలకు పార్నంది ఆంజనేయశర్మ వైదిక నిర్వహణలో స్వామివారి ఏకాదశ రుద్రాభిషేకం, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం 5గంటలకు బండ్ల సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. రామలింగేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చొప్పరి మల్లేశం, మాజీ చైర్మన్ నలుగొప్పుల రాములుగౌడ్, ఆలయ డైరెక్టర్ ఇమ్మడి శోభాపురుషోత్తం, ఆలయ ప్రధాన అర్చకుడు సిద్ధాపురం శివప్ప, అర్చకులు భద్రప్ప, మఠం శివకుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.



దిష్టికుంభం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

గజ్వేల్‌లో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

గజ్వేల్, ఫిబ్రవరి 12: గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం తెలంగాణ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏవో నాగరాజు, మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ, పీఏసీఎస్ సీఈవో బాలయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్వింటాల్‌కు మద్దతు ధరం రూ.7,550 నిర్ణయించిందన్నారు. సూపర్‌వైజర్ మహిపాల్ పాల్గొన్నారు.

నిబంధనలు సడలించాలి

హుస్నాబాద్, ఫిబ్రవరి 12: రాష్ట్ర ప్రభుత్వం కందుల కొనుగోళ్ల కోసం పెట్టిన నిబంధనల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ ప్రకటనలో ఆరోపించారు. బీఆర్‌ఎస్ హయాంలో ఎకరాకు 6క్వింటాళ్లు కొనుగోలు చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు కేవలం 3క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వాస్తవంగా ఎకరాకు 6నుంచి 8క్వింటాళ్ల కందుల దిగుబడి వస్తుందని, మూడు క్వింటాళ్లు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని మిగతా కందులను ప్రైవేట్ వ్యాపారుల వద్ద తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం స్పందించి ఎకరాకు ఆరు క్వింటాళ్లు కొనుగోలు చేయాలని, లేకుంటే రైతులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి

గజ్వేల్, ఫిబ్రవరి 12: సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ పట్టణాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ గోల్కొండ నర్సయ్య కోరారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో పర్యటించి పన్నుల వసూళ్లపై సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. పన్నులు చెల్లించని వారికి అవగాహన కల్పించారు. అనుమతి లేకుండ ఉన్న వ్యాపార సముదాయాలను పరిశీలించి పన్నులు కట్టేలా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు, ఆర్‌ఐలు, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పన్ను రసీదు ఇస్తున్న కమిషనర్ నర్సయ్య

సమ్మక్క సారలమ్మ ఆలయంలో పూజలు

గజ్వేల్, ఫిబ్రవరి 12: మండల పరిధిలోని బూరుగుపల్లి లో బుధవారం సమ్మక్క-సారలమ్మను ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గుంటుక రాజు, నాయకులు విరాసత్‌అలీ, రమేశ్‌గౌడ్, అబ్దుల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

బూరుగుపల్లిలో సమ్మక్క-సారలమ్మను దర్శించుకున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

సింగాపురంలో వేంకటేశ్వరస్వామి కల్యాణం

హుస్నాబాద్, ఫిబ్రవరి 12: హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ స్వగ్రామమైన హుజూరాబాద్ మండలం సింగాపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణోత్సవం జరిగింది. ఈ ఉత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేద మంత్రాల మధ్య స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. వేద పండితులు మేఘరాజ్‌శర్మ కల్యాణోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొని హోమం, పూర్ణాహుతి, రథోత్సవం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.వేద పండితులు మేఘరాజ్ శర్మ, కశ్యప్‌శర్మ, రాజేశ్వర్‌శర్మ, కిరణ్‌శర్మ, రఘునాథ ఆచార్యులు విజేందర్‌శర్మ, చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు జరిగాయి.నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ దంపతులు

సారా తరలిస్తున్న వ్యక్తుల అరెస్టు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి12: మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్ గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఓ కారులో నాటుసారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు చేర్యాల ఎక్సైజ్ ఎస్సైలు పి. సురేశ్, జి. సువర్ణ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కొమురవెల్లికి చెందిన ఇద్దరు అక్రమంగా టాటా ఇండికా కారులో ఏడు లీటర్ల నాటుసారాను తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. నాటుసారాను తరలిస్తున్న వ్యక్తుల్లో ధూళిమిట్ట మండలంలోని చర్చితండాకు చెందిన ఓ వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. అక్రమంగా నాటుసారా తయారు చేసి సరఫరా చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ఎండీ ఫరీద్, కానిస్టేబుల్ రవి, స్వామి, ప్రణీత్, సాయి, సంపత్ పాల్గొన్నారు.

జాబ్ మేళాకు స్పందన

సిద్దిపేట టౌన్,ఫిబ్రవరి 12 : సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన జాబ్ మేళాకు స్పందన రావడం సంతోషకరమని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్‌కుమార్ రెడ్డి తెలిపారు. కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాకు 176 మంది హాజరయ్యారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 18 మంది, యాక్సెస్ బ్యాంకులో 25 మంది,యూనిమనీలో ఐదుగురు ఇలా మొత్తం 48 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.18 వేల వేతనం అందుతుందన్నారు. అధ్యాపకులు ఉమామహేశ్వరి,గోపాల సుదర్శనం, మధుసూదన్,మహేశ్,వివిధ కంపెనీల హెచ్‌ఆర్ మేనేజర్లు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు అండగా ఉంటా



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ముస్తాక్ అలీ

సిద్దిపేట టౌన్,ఫిబ్రవరి 12 : నిరుద్యోగుల సంక్షేమమే తన ఏకైక లక్ష్యమని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి మహమ్మద్ ముస్తాక్ అలీ స్పష్టం చేశారు.సిద్దిపేటలోని ఎస్ఎస్ ఫంక్షన్‌హాల్‌లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిరుద్యోగులకు అండగా ఉంటానన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.కార్యక్రమంలో వందలాది మంది పట్టభద్రులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

కొమురవెల్లి, ఫిబ్రవరి 12 : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కొమురవెల్లి ఎస్సై లింగంపల్లి రాజు కోరారు. బుధవారం మండలంలోని గౌరాయపల్లి గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలతో పాటు గంజాయి, డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. ఎవరైనా సైబర్ నేరాల బాడిన పడితే 1930 నెంబర్‌కు ఫోన్‌చేయాలని సూచించారు.

అనుమానాస్పద ప్రాంతాల్లో పోలీసుల తనిఖీలు

సిద్దిపేట టౌన్,ఫిబ్రవరి 12 : గంజాయి నిర్మూలనే ధ్యేయంగా పోలీసులు అనుమానాస్పద ప్రాంతాలను తనిఖీ చేస్తున్నారు. అందులో భాగంగా పోలీసులు నార్కోటిక్స్ డాగ్స్‌తో బుధవారం రాత్రి కిరాణ, పాన్ షాపులు, హోటల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా టూటౌన్ సీఐ,ఉపేందర్, ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ.. యువత దేశ భవిత అని గంజాయి, మత్తుపదార్థాలకు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కిరాణ దుకాణంలో తనిఖీ చేస్తున్న పోలీసులు

17న కేసీఆర్ బర్త్‌డే

మర్కూక్, ఫిబ్రవరి12: గులాబీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ బర్త్‌డేను ఎర్రవల్లిలో ఘనంగా నిర్వహిస్తామని ప్యాక్స్ వైస్ చైర్మన్ బాల్‌రాజ్ తెలిపారు. కేసీఆర్ దత్తత గ్రామం ఎర్రవల్లిలో పుట్టిన రోజు నిర్వహించడానికి బుధవారం గ్రామస్తులు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17న ఎర్రవల్లి గ్రామ పోచమ్మ ఆలయం వద్ద సుదర్శనయాగం,ఆయుష్య హోమం నిర్వహిస్తామని చెప్పారు. గ్రామంలో మొక్కలు నాటడంతో పాటు అన్నదానం చేస్తామన్నారు. కృష్ణారెడ్డి,కనకయ్య,వెంకట్‌రెడ్డి, పరశురాములు,శ్రీశైలంయాదవ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

మర్కూక్,ఫిబ్రవరి12: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి సైన్స్ మేళాకు దామరకుంట భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు చిన్న బ్రహ్మయ్య ఎంపికయ్యారు. బుధవారం పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్‌శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు, పాఠశాల ఉపాధ్యాయులు,శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో మంచి స్థానాన్ని పొందాలని ఆకాంక్షించారు.

బీమా చెక్కు అందజేత

కొండపాక(కుకునూరుపల్లి), ఫిబ్రవరి 12 : కొండపాక మండలంలోని దుద్దెడకు చెందిన దయ్యాల మల్లేశం అనే పాడిరైతు నాలుగు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం దుద్దెడ శంభు ఆలయ ఆవరణలో బాధిత పాడి రైతు కుటుంబ సభ్యులకు హెరిటేజ్ ఫుడ్ లిమిటెడ్ జోనల్ హెడ్ సత్యనారాయణ రూ.2లక్షల ప్రమాదబీమా చెక్కు అందజేశారు. కార్యక్రమంలో హెరిటేజ్ రీజినల్ హెడ్ వరప్రసాద్, శ్రీకర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ మంచాల శ్రీనివాస్, వడ్లకొండ శ్రీనివాస్, బాలాజీ, పాలకేంద్రం ఏజెంట్ సురేశ్ పాల్గొన్నారు.

బాధితుడికి అండగా బీఆర్ఎస్

మర్కూక్, ఫిబ్రవరి12: మండలంలోని దామరకుంట గ్రామానికి చెందిన కటిక నర్సింహులు పక్షవాతంతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ మంగమ్మరామచంద్రం,మాజీ వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి,కృష్ణయాదవ్ బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

కొండపాక(కుకునూరుపల్లి), ఫిబ్రవరి 12 : ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుకునూరుపల్లి మండలంలోని మేదినిపూర్‌లో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గడ్డం గణేశ్(22) మంగళవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. బుధవారం కుటుంబ సభ్యులు అతడి కోసం వెతుకుతున్న క్రమంలో గ్రామంలో చెట్టుకు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. దగ్గరికి వెళ్లి చూసే సరికి అప్పటికే మృతిచెందాడు. కాగా చదువు కోసం హైదరాబాద్‌కు వెళ్లినప్పుడు తనతో చదువుకున్న అమ్మాయిని గణేశ్ ప్రేమించాడు. ఇటీవల మేన మరదలుతో తల్లిదండ్రులు పెండ్లి చేసేందుకు ప్రయత్నం చేస్తుండటంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు అతడి తండ్రి కనకయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుకునూరుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కంటైనర్ ఢీకొని వ్యక్తి మృతి

గజ్వేల్, ఫిబ్రవరి 12: కంటైనర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. సీఐ సైదా తెలిపిన వివరాల ప్రకారం వర్గల్ మండలం తునికిమక్తా గ్రామానికి చెందిన పసుల స్వామి(48) తన ద్విచక్ర వాహనంపై బుధవారం మధ్యాహ్నం తూప్రాన్ మార్గంలో వెళ్తుండగా అదే మార్గంలో వెళ్తున్న కంటైనర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

రేపు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

బెజ్జంకి, ఫిబ్రవరి 12: మండల కేంద్రంలోని సత్యార్జున గార్డెన్‌లో శుక్రవారం బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఆపార్టీ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ ముఖ్యనాయకులు హాజరవుతారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.